
నేటి దినపత్రిక
సూర్య
ఆదివారం
10 డిసెంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# సమీకరణాలు మారుతున్నాయి

- తెదేపా ఇన్చార్జిలకు బాబు హెచ్చరిక
- భాజపా వేగంగా కదులుతోంది
- రాజకీయాలు వేడెక్కుతున్నాయి
- జనసేననితో కలిసి సభల్లో పాల్గొనేందుకు షెడ్యూల్ రూపకల్పన

రాష్ట్రంలో ఎన్నికల వేడి రగులుతోంది. అధికార వైకాపా, భాజపా వేగంగా పావులు కదుతున్నాయి. మనం కూడా మిత్రపక్షమైన జనసేనాని పవన్ కళ్యాణ్ తో కలిసి ఉమ్మడి సభను ఏర్పాటు చేస్తున్నాము.. టికెట్లు ఇచ్చే వ్యవహారంలో నిక్కచ్చిగా వ్యవహరిస్తా.. అంటూ తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు గత రెండు రోజుల నుంచి ఆ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లి వచ్చాక మూడు నెలల విరామం అనంతరం వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ, రైతులను కలుస్తూ, మధ్యలో తమ పార్టీ శ్రేణులకు వచ్చే ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేస్తున్నారు.. ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని, అందుకు తగ్గట్లే అభ్యర్థులు ఎన్నిక ఉంటుందని చంద్రబాబు పార్టీ శ్రేణులకు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో కలిసి ఉమ్మడి సభలు నిర్వహిస్తామని ప్రకటించారు. పార్టీ గెలుపు కోసం ఉమ్మడి గుంటూరు జిల్లాలో శ్రేణులు ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కొన్ని నియోజకవర్గాల్లో కొత్త అభ్యర్థులను రంగంలోకి దించే అవకాశం కూడా ఉందని బాబు చెప్పిన మాటల్లో అర్థమవుతోంది. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు గమనించి వ్యూహాలను సిద్ధం చేసుకోవాలని నేతలకు సూచించారు..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఏపీలో ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. మూడు నెలల విరామం తరువాత చంద్రబాబు ప్రజల మధ్యకు వచ్చారు. ఎన్నికలకు పార్టీ నేతలను సమాయత్తం చేస్తున్నారు. జనసేనాని పవన్ తో కలిసి సభల్లో పాల్గొనేందుకు షెడ్యూల్ సిద్ధం అవుతోంది. అటు బీజేపీ వైఖరిని గమనిస్తున్నారు. నవ్ ఆర్ నెవర్ గా మారుతన్న ఎన్నికల్లో గెలుపు కోసం చంద్రబాబు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పార్టీ ఇంఛార్జ్ లకు కీలక మార్గదర్శకం చేసారు. బీజేపీ ఆలోచనలపైన స్పష్టత ఇచ్చారు. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు గమనించి పార్టీ పరంగా కీలకంగా నిలయాలు తీసుకోవాల్సి ఉందని చంద్రబాబు చెబుతున్నారు.

**మారుతున్న సమీకరణాలు**

గుంటూరు జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ నేతలను హెచ్చరించారు. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో వచ్చినా **మిగతా 3వ పేజీలో**




## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి
# ఓటు హక్కు కల్పిస్తాం

- చనిపోయిన, శాశ్వత వలస ఓట్లు తొలగించాలి
- పారదర్శక ఓటర్ల జాబితా రూపొందిస్తాం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఓటర్ల జాబితాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని నమోదు చేయటం తో పాటు, చనిపోయిన, శాశ్వతంగా వలస పోయిన , మల్టీపుల్ ఎంట్రీ ఉన్న వారి ఓట్లను తొలగించి స్వచ్ఛీకరించిన ఓటర్ల జాబితాను రూపొందించటమే ప్రధాన లక్ష్యంగా ఎన్నికల కమిషన్ స్పెషల్ సమ్మరీ రివిజన్ ను నిర్వహిస్తుందని ఏపి పోల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబరు సెక్రటరీ మరియు ఎస్-ఎస్ఆర్ 2024 జిల్లా రోల్ అబ్జర్వర్ బి శ్రీధర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో ఎస్ఎస్ఆర్ 2024 పై ఏపి పోల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబరు సెక్రటరీ మరియు ఎస్ఎస్ఆర్ 2024 జిల్లా రోల్ అబ్జర్వర్ బి శ్రీధర్, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తో కలసి రాజకీయపార్టీల ప్రతినిధులు, ఓటరు నమోదు అధికారులు, అసిస్టెంట్ ఓటరు నమోదు అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్దాళి గిరిధర్, రాజకీయపార్టీల ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డాక్టరు తాతా సేవా కుమార్ (రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్), బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఇన్ చార్జ్), భారతీయ జనతా పార్టీ తరుపున రాచుమల్లు భాస్కరరావు (జిల్లా జనరల్ సెక్రటరీ), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ ( జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి), తెలుగుదేశం పార్టీ తరుపున కంచర్ల శివరామయ్య( కార్యాలయ సెక్రెటరీ), వైఎస్సార్ సీపీ తరుపున డొక్కా మాణిక్య వరప్రసాదు (జిల్లా అధ్యక్షులు), అత్తోట జోసఫ్ కుమార్ (రాష్ట్ర సెక్రటరీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఎస్ఎస్ఆర్ 2024 జిల్లా ఓటర్ల జాబితాకు సంబంధించి వివరాలు తెలుపుతూ జిల్లాలో ఎస్ఎస్ఆర్ 2024 కు సంబంధించిన అన్ని ప్రక్రియలు పారదర్శకంగా నిర్వహించి, ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు **మిగతా 3వ పేజీలో**



## చంద్రబాబు ఆదేశిస్తే
# ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధం

**తాడికొండ ఎమ్మెల్యే, ఉండవల్లి వెల్లడి**
**బాబును కలిసిన ఉండవల్లి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధంగా ఉన్నట్లు తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి తెలిపారు వరద బాధితుల పరామర్శించేందుకు బాపట్ల వచ్చిన చంద్రబాబును శనివారం ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు ప్రతిపక్షం పాత్రలో చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నాడని ప్రజల పక్షాన రైతుల పక్షాన పోరాడుతున్న నిరంతర శ్రామికుడు చంద్రబాబు అని అన్నారు రైతులను ఆదుకోవడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు మిచాంగు తుఫాన్ కారణంగా భారీ స్థాయిలో రైతులకు నష్టం వాటిల్లిందని అపార నష్టం జరిగిన రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని అన్నారు గత ప్రభుత్వంలో వరదల సంభవించినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఏ విధంగా శ్రమించారో ప్రజలు గుర్తుంచుకోవాలని ఆమె అన్నారు ఇప్పటికైనా రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.

## అన్నార్తులకు బాసటగా అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం, వడ్డవల్లి కి చెందిన జక్కుల బాల సుబ్రహ్మణ్యం, ధర్మపత్ని వెంకటలక్ష్మి కుమారుడు హర్షవర్ధన్ జన్మదిన సందర్భంగా... రైల్వే స్టేషన్, బస్టాండ్, తాలూకా సెంటర్ పరిసర ప్రాంతం లోని అన్నార్తులకు అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్స్ పంపిణీ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పల్నాడు జిల్లా బీసీ సంఘం వైస్ ప్రెసి డెంట్ కంటు వెంకట్రామయ్య మాట్లాడుతూ... సత్తెన పల్లి పట్టణ పరిసరాల ప్రాంతంలో ని అన్నార్తులకు అమ్మ చేయూత సొసైటీ ద్వారా భోజన ప్యాకెట్లను పంపిణీ చేయడం సామాజిక సేవా నిరతికి నిదర్శనం అని అన్నారు. అమ్మచేయూత సొసైటీ ద్వారా పట్టణంలో ఎంతో మంది పేదమహిళలకు నిత్యావసర సరుకులు అందిస్తున్నారని, పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తూ అందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారన్నారు. భవిష్యత్తు లో ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు శెనగల బ్రహ్మం, పట్టణ రైతు విభాగం అధ్యక్షులు పిల్లకతుపుల నాగేశ్వరరావు, పిక్కలి శివ, సిద్దెల వేణు, ముప్పాళ్ళ కామేశ్వరరావు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ఈ నెల 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాలలో మానవ హక్కులకు భంగం వాటిల్లకుండా ప్రజలకు రక్షణ కల్పించే దిశగా ఐక్య రాజ్య సమితి డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం గా ప్రకటించడం జరిగింది . ఈ సందర్భంగా ఏపిలో కొత్తగా తీసుకొచ్చిన భూ హక్కు చట్టం వలన ప్రజలు సివిల్ వివాదాల్లో సివిల్ కోర్టులను కాకుండా ప్రత్యేక , ట్రిబ్యునల్ ద్వారా వివాదాలు పరిష్కరింపజేసే దిశగా ఈ భూహక్కు చట్టం ఏర్పాటు చేశారు. దీని ద్వారా ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ చట్టం వలన మానవ హక్కులకు భంగం వాటిల్లుతుంది. ఈ భూహక్కు చట్టం మీద పోరాటం చేసే దిశగా సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసెంబర్ 10న చర్చా- గోష్టి నిర్వహిస్తున్నామని, కావున ఈ కార్యక్రమానికి ప్రజలు మేధావులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజు పాల్ కోరారు.

## వాసవి క్లబ్ ప్రతినిధుల ప్రాంతీయ సమావేశం



చిలకలోరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని జ్ఞాన మందిరంలో శుక్రవారం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రాంతీయ సమావేశం జరిగింది. రీజనల్ చైర్మన్ తుల బంధుల మణిదీప్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా పొట్టి హనుమంత రావు హాజరై మాట్లాడారు. అలాగే పరిశీలకులుగా మునగాల చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్లబ్బుల ప్రతి నిధులు ఎమ్.వి.అప్పారావు, సికాకొల్లి సుబ్బారావు, తవ్వ నాగమల్లీశ్వరావు, అర్వపల్లి సత్య నారాయణ, పసుమర్ది సత్యనారాయణ, బచ్చు వెంకటేశ్వరి దేవి, సుధాకర్, మద్ది గుర్నాధం, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గేట్ లు మూసి వేయకుండా చొరవ చూపాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రైల్వే గేట్ లు మూసి వేయకుండా చొరవ చూపాలని..రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేలా చూడాలని, రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్ లు 33, 34 లు అధికారులు మూసివేయా లన్న నిర్ణయంపై.. చర్యలు కోరుతూ ఎంపీ కృష్ణ దేవరాయలను శనివారం కలిసిన గుడిపూడి, లక్ష్మీపురం గ్రామ ప్రజలు, రైతులు. ప్రజలకు మేలు కలిగేలా చర్యలు తీసుకోవాలని,, ఈ మార్గాల్లో ఆర్యుబీ ల నిర్మాణానికి ప్రతిపాదించాలని.. గుంటూరు డిఆర్ ఏం ను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. గుంటూరు – నడికుడి రైలు మార్గంలోని గుడిపూడి వద్ద ఉన్న రైల్వే గేట్ లు ఎల్ సి 33,34 ల వద్ద గేట్ లు నిలుపుదల చేస్తున్నామన్న అధికారుల నిర్ణయాల మేరకు.. రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునేలా సంప్రదింపులు చేయాలని.. గుడిపూడి, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన 30 మంది రైతులు, ప్రజలు ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు ను కలిశారు. ప్రధానమైన ఈ మార్గాల ద్వారా సత్తెనపల్లి నుండి క్రోసూరు మండలంలోని కొన్ని గ్రామాలు, అబ్బురు తో పాటు సత్తెనపల్లి మండలం లోని చాలా గ్రామాలకు రాకపోకలు జరుగుతాయని తెలిపారు. శ్రీ కృష్ణ దేవరాయలు వెంటనే స్పందిస్తూ...గుంటూరు డి ఆర్ ఏం రామకృష్ణ తో ఫోన్ లో మాట్లాడారు. ప్రజలకు మేలు కలిగేలా చర్యలు తీసుకోవాలని, ఈ మార్గాల్లో అవసరమైతే రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యూ బీ )ల ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. డి ఆర్‌ఏం సానుకూలంగా స్పందించారని రైతులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మ దిన వేడుకలు





చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ ఇందిరమ్మ తరువాత అఖండ భారత ప్రజలతో అమ్మ అని పిలిపించుకున్న ఘనత రాజీవుని హృదయ నేత్రి దేశ ప్రజల అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీకే దక్కిందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ అన్నారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దుమాల ప్రసన్నాంజనేయులు అధ్యక్షతన జరిగిన యుపిఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాధాకృష్ణ ప్రసంగిస్తూ సోనియా గాంధీ త్యాగానికి ప్రతీక అని దేశం కోసం ఆస్తులు ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబ వారసురాలుగా యూపీఏ చైర్పర్సన్ పగ్గాలు చేపట్టిన సోనియమ్మ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి అన్నదాతలకు హామీ ఇవ్వకుండానే 72 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన మానవతా మూర్తి అని వేనోళ్ళ కొనియాడారు మరో ముఖ్య అతిథి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా పనిచేసిన ఘనత శ్రీమతి సోనియా గాంధీకే దక్కుతుందని అన్నారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టడం ద్వారా కోట్లాదిమంది వ్యవసాయ కూలీల జీవితాల్లో వెలుగులు నింపిన ఆదర్శ నేత సోనియమ్మ న్నారు కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి సోనియమ్మ జన్మదిన భారీ కేక్ కట్ చేశారు. సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణానికి చెందిన షేక్ ఇమ్రాన్ షేక్ మహమ్మద్ రఫీ షేక్ నదీమ్ వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగానే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం అధ్యక్షులుగా ఎడ్లపాడు మండలం బోయ పాలెం గ్రామానికి చెందిన వడ్డేపల్లి కృష్ణ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పుటూరి అని ల్ కుమార్ పెద్దసంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

**కాంగ్రెస్ పార్టీలో నూతన చేరికలులి**

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు నిండు నూరేళ్ళ ఆరోగ్యంతో ఉండాలని ఆ దేవుని కోరుకున్నారు. పేదలకు స్వీట్స్ పంచి పెట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము కోటేశ్వరరావు, ఆలేటి శ్యామ్యూల్ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన వైసీపీ,టీడీపీ పార్టీలకు చెందిన దాదాపు 40 కుటుంబాలు ఆ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రామచంద్రారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీలో నూతన చేరికలు జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు షేక్ బాబు,వంగపాటి నాగరాజు,రాగిడి ప్రతాప్ బాబు, ఆదిరెడ్డి,దొడ్డా శ్రీనివాసరావు పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన నిమిత్తం రూ.20 వేలు అందజేసిన యరపతినేని



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని 5 వ వార్డు సుందరయ్య కాలనీలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి తిరుణాల సందర్భంగా టిడిపి నాయకులు సుందరయ్య కాలనీకి వెళ్లి ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆశీస్సులు తీసుకొని దేవస్థాన కమిటీ వారికి అన్నదానానికి మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఇచ్చిన రూ. 20 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు,రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాసరావు,కొమ్మినేని రామచంద్రయ్య,వాణిజ్య విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జొన్నలగడ్డ శ్రీను,5 వ వార్డు ఇంచార్జి కందిమల్ల శ్రీనివాసరావు,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఫణిత రవి, నియోజకవర్గ అధికార ప్రతినిధి వడ్లవల్లి సాంబశివరావు,రాష్ట్ర ఎంబీసీ సాధికార సమితి సభ్యులు బిజ్జిలి వెంకట్రావు,నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు నేకరికంటి శివ నాయుడు,నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉసిరికాయల తిరుమలరావు,క్లస్టర్ ఇన్చార్జి పిల్లి చెన్నారావు,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,పట్టణ ఉపాధ్యక్షులు షేక్ సైదా(కార్),12 వార్డు ఇంచార్జి మొగిలి కొండలు,17 వార్డు ఇంచార్జి వర్ల రత్నం,302 బూత్ కన్వీనర్ నాయని హనుమయ్య,280 బూత్ కన్వీనర్ షేక్ జానీ,షేక్ ఖాసీం సైదా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తే ప్రభుత్వాలు మారడం ఖాయం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తే ప్రభుత్వాలు మారడం ఖాయం– రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ జోసెఫ్ సుధీర్ బాబు స్పష్టం చేశారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్, సత్తెనపల్లి ఏరియా పరిధిలోని సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం, బెల్లంకొండ శాఖల నూతన వార్షిక కౌన్సిల్ సమావేశం సత్తెనపల్లి పట్టణంలోని బాలికోన్నత పాఠశాల యందు సత్తెనపల్లి ప్రాంతీయ కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని(సుబ్బు) అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్ టి యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల సంక్షేమాలను, ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తే భంగపాటు తప్పదని, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వ అనుభవాల దృష్ట్యా తక్షణమే వారి ఆర్థిక ప్రయోజనాలను కాపాడేలా చర్యలను సమీక్షించి ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సత్తెనపల్లి ప్రాంతీయ పరిధిలో గల సత్తెనపల్లి, ముప్పాళ్ళ, రాజుపాలెం, బెల్లంకొండ మండలాల నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌ఎం సుభాని, జే గంగాధర్ బాబు, ఎల్వి రామిరెడ్డి పల్నాడు జిల్లా అధ్యక్షులు డి పెదబాబు , పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శియు చంద్రజిత్ యాదవ్, పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ కె.కరిముల్లా, ఆర్థిక కార్యదర్శి ఇ. ఏమండీ, సీనియర్ నాయకులు జె శ్రీనివాస్ రావు, ఏరియా కార్యదర్శులు కె రామలింగయ్య, భీష్మారావు, యస్.రాఘవ సీనియర్ నాయకులు సిహెచ్.భానుమూర్తి, కేజీబీవీ రాష్ట్ర నాయకులు శేష లత, అర్చన, మంజువాణి, ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్ రావు, సత్తెనపల్లి ఏరియా పరిధిలోగల నాలుగు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌ఎం రెహమాన్, కె.సురేష్ పి.రామారావు, కె.పురుషోత్తం ఎస్ కె.నుహ్ నుల్లా, బి.స్వాతి బాయ్, పి.నాగవేణు, టి.అచ్యుయ్య, ఎమ్.అప్పారావు, టి.రాజు, జి.సాల్మన్ రాజు, భాగ్యలక్ష్మి, ఎస్ కె సుభాని, రవి పాల్గొన్నారు.

**సత్తెనపల్లి మండల ఎస్ టి యు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్ఎం రెహమాన్, ఎం అప్పారావు ఎన్నిక**





సత్తెనపల్లి మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక పట్టణంలోని బాలికోన్నత పాఠశాల నందు జరిగినది. సత్తెనపల్లి ప్రాంతీయ కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని (సుబ్బు) అధ్యక్షతన జరిగింది. గౌరవ అధ్యక్షులుగా జి సాల్మన్ రాజు, మండల శాఖ అధ్యక్షునిగా ఎస్‌ఎం రెహమాన్, మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా మోదుగుల అప్పారావు, ఆర్థిక కార్యదర్శిగా పి వెంకయ్య, మహిళా కార్యదర్శిగా కె.భాగ్యలక్ష్మి, జిల్లా కౌన్సిలర్లుగా కె సురేష్, ఎస్ ఎమ్ సుభాని, షేక్.మహబూబ్ సుభాని(సుబ్బు), టి రాజు, పినాగవేణు, వి.నాగరాజు, బి వెంకటేశ్వర్ల రావు,బి.నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## లోక్ అదాలత్‌లో 2023 కేసులు పరిష్కారం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు వై వి ఎస్ బి జి . పార్ధసారధి, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, ఛైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు ఆధ్వర్యములో శనివారం గుంటూరు జిల్లాలోని అన్ని కోర్టులలో "జాతీయ లోక్ అదాలత్" ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్ట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి , గుంటూరు జిల్లా, న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్ వై వి ఎస్ బి జీ . పార్ధసారధి మాట్లాడుతూ కక్షిదారులు లోక్ అదాలత్ ను వినియోగించుకొని తమ కాలం ధనాన్ని ఆదా చేసుకోవాలని, కోరారు, జాతీయ లోక్ అదాలత్ నిర్వహించే సమయం లో కక్షిదారులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు న్యాయ వాదులు, కక్షిదారులు, పోలీస్ సిబ్బంది, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కోర్టుకు అందిన సమాచారం ప్రకారం శనివారం 444 సివిల్ కేసులుబీ 1490 క్రిమినల్ కేసులుబీ 89 ప్రేలిటిగేషన్ కేసులు మొత్తం 2023 కేసులు పరిష్కరించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సహకరించిన న్యాయాధికారులకు, న్యాయ వాదులకు, పోలీస్ సిబ్బందికి, ప్రభుత్వ సంస్థలకు, కక్షి దారులకు, న్యాయస్థాన సిబ్బందికి, న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు తరుపున కార్యదర్శి టి.లీలావతి ధన్యవాదాలు తెలిపారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఒక పార్లమెంట్ నియోజకవర్గం, ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. ఎస్ఎస్ఆర్ 2024 డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రదర్శన 27-10-2023 నాటికి జిల్లాలో 17,35,619 మంది ఓటర్లు ఉన్నారని ఈపీ రేషియో 716, జండర్ రేషియో 1066 ఉందన్నారు. యువ ఓటర్లు 18, 19 సంవత్సరాల వారిని ఓటర్లు గా నమోదు చేయటానికి అన్ని ప్రాంతాలలో, జిల్లాలో ఉన్న 322 కళాశాలలో స్వీప్ యాక్టివిటీస్ ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, ఇప్పటి వరకు సుమారు 13000 మందిని ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేయించటం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి వివిధ రకాల క్లెయిమ్ లు 3,83,325 అందినవని, వీటిలో ఇప్పటికే 3,22, 816 క్లెయిమ్ లు పరిష్కరించటం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్నవి ఎక్కువగా స్టాట్యుటరి పిరియడ్ పూర్తి కాలేదని, డిసెంబరు 9అనగా శనివారం వరకు క్లెయిములను స్వీకరించటం జరుగుతుందని వీటిని అన్నింటిని పరిష్కరించి -2024 జనవరి 5వ తేదీన ఎస్ఎస్ఆర్ 2024 తుది జాబితాలో అప్డేట్ చేయటం జరుగుతుందన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ నాటికి ఓటర్ల జాబితాలో ఉన్న జీరో డోర్ నెంబరు, జంక్ క్యారక్టర్లు ఉన్న 354 ఓట్లలో 330 సవరించటం జరిగిందని, 24 ఓట్లు సాంకేతిక సమస్యలు వలన సవరించటం కుదరలేదని వీటి వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించి సవరించటం జరుగుతుందన్నారు. ఒకే ఇంటిపై 10 కి మించి నమోదైన ఓట్లు 7055 ఇంటి నెంబర్లలో 1,04,172 ఉన్నట్లు గుర్తించామని, వీటిని పూర్తి స్థాయిలో వెరిఫికేషన్ చేసి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి వారం రాజకీయపార్టీల ప్రతినిధులతో నియోజకవర్గస్థాయిలో, జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించటం జరుగుతుందని, రాజకీయపార్టీలు తెలిపిన అంశాలను వెరిఫై చేసి పరిష్కరించటం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న 1884 పోలింగ్ బూత్ లలో ఎఎంఎఫ్ పూర్తి చేయటం జరిగిందన్నారు. ఏపి పోల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబరు సెక్రటరీ మరియు ఎస్ఎస్ఆర్ 2024 జిల్లా రోల్ అబ్జర్వర్ బి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతి సంవత్సరం స్పెషల్ సమ్మరి రివిజన్ ప్రక్రియను నిర్వహించి ఓటర్ల జాబితాను స్వచ్ఛీకరించిన జాబితాను జనవరిలో ప్రచురిస్తుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఎస్ఆర్ 2024 లో ప్రచురించిన తుది జాబితా ప్రాతిపదికనే రానున్న సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తున్నందున ఎన్నికల సంఘం మరింత ఎక్కువుగా జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు. ఎస్ఎస్ఆర్ 2024 ఓటర్ల జాబితాను పరిశీలించేందుకు ప్రత్యేకంగా రోల్ అబ్జర్వర్లను నియమించిందని, ఐదు జిల్లాలకు తనను రోల్ అబ్జర్వర్ గా నియమించిందని తెలిపారు. జిల్లాలో జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయటంతో పాటు, చనిపోయిన, శాశ్వతంగా వలస పోయిన, డబల్ ఎంట్రీ ఓట్లను తొలగించి ఓటర్ల తుది జాబితాలో తప్పలు లేకుండా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారులు (ఈఆర్వో) లు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎస్ఆర్ 2024కు సంబంధించి డిసెంబరు 9 వరకు అందించిన అన్ని క్లెయిమ్ లను సక్రమంగా పరిష్కరించి 2024 జనవరి 5వ తేదీన ప్రదర్శించే తుది ఓటర్ల జాబితాలో అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో రాజకీయపార్టీలు తెలిపిన అంశాలపై జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి స్పందిస్తూ 20 సంవత్సరాలు వయస్సు దాటిన వారు నూతనంగా ఫారం 6 ద్వారా ఓటు నమోదు చేసుకోవాలంటే ఇప్పటి వరకు ఎందుకు ఓటు నమోదు చేసుకోలేదో తెలిపాలని, ఇప్పటి వరకు ఎక్కడ ఓటు నమోదు చేసుకోలేదని డిక్లేరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. సొంత ఇల్లు ఉన్నంత మాత్రాన ఓటు నమోదు చేయ్యరని, ఖచ్చితంగా సాదారణ నివాసి అని పరిశీలనలో తెలితేనే ఓటు నమోదు చేయటం జరుగుతుందన్నారు. అదే విధంగా ఓటు మార్పు కోసం ఫారం 8 ను ధరఖాస్తు చేసుకుంటే గతంలో ఉన్న ఎపిక్ నెంబరు నమోదు చేయటం వలన అక్కడి ఓటును ఇక్కడికి మార్చటం జరుగుతుందన్నారు. ఓటర్ల తొలగింపుకు సంబంధించి ఫారం 7ల ధరఖాస్తులపై ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

# ప్రజా చైతన్యం రావాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జగన్ పరిపాలనో అన్ని వర్గాల ప్రజలకు చిప్ప ఉగ్ తప్ప ఏమిలేదనే సంకేతం తో గుంటూరు తూర్పు లొ తెలుగుదేశం మరియు జనసేన పార్టీ ల ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఆలయం నుండి హిమనస్వీట్సాకశనివారంపాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాళీ గినెలలో గులాకరాళ్లు ఈ సారి జగన్ కి ఓటస్తే రాష్ట్రా ప్రజలకు చిప్పే గతి అంటూ నినాదాలు చేశారు. తెలుగుదేశం గుంటూరు తూర్పు ఇంచార్జి నసీర్ మాట్లాడుతూ వై ఏపీ నీడ్స్ జగన్ అంటూ ప్రభుత్వ కార్యక్రమంల ప్రజాధనం తో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రము చేసినందుకా ప్రశ్నించారు. 70శాతి పూర్తయినా పోలవరాన్ని పూర్తిచేయానేందుకా? నిరోద్యోగులకు ఉద్యాగాలు, విద్యార్థులకు ఉన్నత విద్యకు దూరం చేసినందుకా? ప్రజావేదిక కూల్చినందుకా, అన్న క్యాంటీన్ మునినందుకే, మహిళ పై నిత్యం జరగుతున్న అత్యాచారాలను ఆపలేనందుకే, మైనారిటీ, ఎస్సీ బీసీలపై దమనకాండ ను అరికట్టలేనందుకే, కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధించ లేనందుకా జగన్ అవసరం అని నసీర్ ఏదేవా చేశారు. ప్రజల్లో చైతన్యం వచ్చిందని రాబోయే మిత్రపక్షలను ప్రజలు గెలిపించడానికి సిద్ధం గా ఉన్నారని నసీర్ తెలిపారు. జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ వక్క అవకాశం అంటూ అధికారం

**మొహమ్మద్ నసీర్, నేరెళ్ల సురేష్**



చెపట్టి అన్ని వర్గాల ప్రజలని దోచుకున్నారని, ఇసుక, మైన్, వైన్ లలో కక్కృతి పడి రాష్ట్రా ఖాజనా ను లూటి చేసిన జగన్‌ను నమ్మితే ప్రజలకు కాళీ చూప్పే మిగులతుందని, సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన టీడీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గున్నారు.

## యువత భవిష్యత్‌కి బాబు గ్యారెంటీ

**- కోవెలమూడి రవీంద్ర**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కక్ష రాజకీ యాలు, వేధింపులు తప్ప ఈ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి, ఉద్యోగాల పేరుతో వాలంటీర్ల ను ఇచ్చి వంచిన చేసిన జగన్ రెడ్డిని గద్దె దించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటే యువత భవిష్యత్ కు గ్యారెంటీ దొరుకుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం గుంటూరు 30వ డివిజన్ లోని హనుమాన్ నగర్ లో బాబు ష్యురిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నానీ) ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర(నానీ) మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని,కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలు కు తరలించారు అని, మళ్లీ ఈ రాష్ట్రం బాగుపడాలన్న యువతకు ఉద్యోగ ఉపాది అవకాశాలు రావాలన్నా చంద్రబాబు నాయుడు లాంటి సమర్ధుడైన నాయకుడిని ముఖ్యమంత్రిగా చేయాలని, మహానాడు వేదికగా చంద్రబాబు నాయుడు గారు విడుదల చేసిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కురంగి శ్రీనివాష్, పేరం అనిత, జనసేన డివిజన్ అధ్యక్షుడు దాసరి వెంకటేశ్వరావు, షాహిద్ బాబు, ఏం సాయి, కోమటినేని వెంకటేశ్వరావు, నలకా శ్రీనివాస్రావు, గుంటుపల్లి శేషగిరి రావు, డి. నర్సింహారావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకూ నిధులు లేవా?

**నారా లోకేశ్ విమర్శ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సీఎం జగన్ ఉత్తుత్తి బటన్లు నొక్కుతూ, పాలన గాలికొదిలేశారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శనివారం ధ్వజమెత్తారు. ప్రజాధనం దోచి దాచుకునే బిజీలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రాజెక్టులు కొత్తవి కట్టకపోగా, ఉన్న వాటి నిర్వహణనీ పట్టించుకోలేదని విమర్శించారు. ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకు నిధులు ఇవ్వలేని దిక్కుమాలిన పాలనలో.. గుండ్లకమ్మ ప్రాజెక్టు రెండో గేటు విరిగిపోయిందని లోకేశ్ ఆరోపించారు. గతేడాది గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడో గేటు కొట్టుకు పోయిందన్న లోకేశ్.. నీరు వృథాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

**గుండ్లకమ్మలో కొట్టుకుపోయిన మరో గేటు**

ప్రజెక్టుల నిర్వహణను జగన్ గాలికొదిలేశారని తెదేపా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. జగన్ సోమరితనంతో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు ఊడి నీరు వృథాగా పోతోందని విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాకుండా తమపై నిందలా అంటూ మండిపడ్డారు. టీఎంసీ - క్యూసెక్కుకు తేడా తెలియని వారికి నీటిపారుదల శాఖ కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ తీరు మారకపోతే ప్రాజెక్టుల దగ్గర ఆందోళనలు చేపడతామని అచ్చెన్న హెచ్చరించారు. మరోవైపు, గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద విరిగిన రెండో గేటును తెదేపా ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవి, స్వామి, తెదేపా ఇన్ఛార్జి విజయకుమార్ తదితరులు పరిశీలించారు.

# సమీకరణలు మారుతున్నాయి..!!

(మొదటి పేజీ తరువాయి)

రావచ్చని టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. గతంలో మాదిరిగా ఎన్నికలు ఎప్పుడో ఏప్రిల్‌లో వస్తాయని నింపాదిగా ఉండొద్దని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జులకు స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వేగంగా కదులుతోందని చెప్పారు. ఫిబ్రవరి చివరిలోనే పోలింగ్ వచ్చినా ఆశ్చర్యపడనక్కరలేదన్నారు. లేదా మార్చి మొదటివారంలో రావచ్చని అప్రమత్తం చేసారు. ఎన్నికలకు వ్యవధి తక్కువగా ఉందన్న విషయాన్ని గమనంలోకి తీసుకుని ఇన్‌చార్జులు నిరంతరం ప్రజల్లో ఉండాలని గట్టిగా కోరారు. నియోజకవర్గాల ఇన్చార్జిలు నిత్యం ప్రజల్లో ఉండి ఓటరు జాబితాలో జరుగుతున్న అక్రమాలను ఎత్తిచూపుతూ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న లోపాలను ఎత్తి చూపాలని చంద్రబాబు ఆ పార్టీ నేతలకు సూచించారు

**ఇన్‌చార్జిలకు హెచ్చరిక :**

ఓటర్ల జాబితా ప్రక్షాళన మనకు కీలకమైన అంశంగా చంద్రబాబు పేర్కొన్నారు. అభ్యంతరాలు ఏమున్నా శనివారంలోపు లిఖితపూర్వకంగా లేదా ఆన్‌లైన్‌లో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల వద్ద దాఖలు చేయాని నిర్దేశించారు. ఈ విషయంలో బద్దకించవద్దని స్పష్టం చేసారు. అధికార పార్టీ వైసీపీ ప్రజల మద్దతు కోల్పోయిందని చెప్పుకొచ్చారు. ఓటర్ల జాబితాలో అవకతవకలతో గెలవాలని చూస్తోందన్నారు. ఆ ప్రయత్నాన్ని గట్టిగా ఎదుర్కోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ అధికారాలు చాలా పెద్దవని... తెలంగాణలో డీజీపీని కూడా సస్పెండ్ చేశారని చంద్రబాబు గుర్తు చేసారు. మనం ప్రతి అక్రమాన్నీ దాని దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వాటిపై చర్యలు తీసుకునేలా మన పోరాటం మనం చేద్దామని చంద్రబాబు సూచించారు.

**తెలంగాణ ఫలితాలతో మార్పు**

ప్రజలతో నిత్య సంబంధాలు ఉంటే వారే గెలిపిస్తారని చంద్రబాబు స్పష్టం చేసారు. ఎవరు వచ్చినా కలవడానికి మన ఇంటి తలుపులు తీసి ఉండాలని సూచించారు. వారితో మమేకమై పనిచేయాలని స్పష్టం చేసారు. అహంభావం పనికిరాదన్నారు. తెలంగాణ ఎన్నికల్లో అది ఎటువంటి ప్రభావం చూపించిందో మీరంతా చూశారని చెప్పుకొచ్చారు. అహంభావం ప్రదర్శించిన వారు ఇళ్లకు పోయారని వ్యాఖ్యానించారు. ప్రజల్లో ఉన్నవారు గెలిచారని చెప్పారు. గత రెండ్రోజులుగా అక్కడేం జరుగుతోందో కూడా చూడాలన్నారు ప్రజలను కలవడానికి మనం నిర్మించిన ప్రజావేదికను జగన్ ప్రభుత్వం కూలగొట్టింది. ప్రజలు సీఎంను కలవడానికి అడ్డుగా ఉన్న ఇనుప కంచెలను తెలంగాణ సర్కారు తొలగించిందని వివరిం చారు. ఈ రెంటినీ ప్రజలు పోల్చి చూసుకుంటు న్నారని వివరించారు. జనం తగిన సమయంలో తమ తీర్పును బలంగా ఇస్తారని చంద్రబాబు పేర్కొన్నారు.

**CHANGE OF NAME**

I, PATTAN IMRAN KHAN s/o Pattan Khasim R/o 10-51, Challavaripalem Guntur-522005, here by change my name to PATHAN IMRAN KHAN s/o Pattan Khasim, here after I will be known as PATHAN IMRAN KHAN to all purpose.

## నిరుపేదలను ఆదుకునేందుకే జ్ఞానేశ్వర ఫౌండేషన్ షేక్ జాన్ సైదా




చిలకలూరిపేట మేజర్‌న్యూస్:యడ్లపాడు మండలం కొండవీడు గ్రామానికి చెందిన ధర్నాసి సౌరి బాబు అనారోగ్య కారణాలతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్ సైదా శనివారం వారి నివాసానికి వెళ్లి, కుటుంబాన్ని పరామర్శించారు. వారి పిల్లలు చదువుల నిమిత్తం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడుతూ నీరు పేదలను ఆదుకోవడమే జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో జలాది సుబ్బారావు, మానకొండ శేషురెడ్డి, వైయస్ కరిముల్లా, యూనుస్ , కట్ట జయరావు, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 82 కేసులు పరిష్కారం

మాచర్ల టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ వేదికపై 82 కేసులు పరిష్కారమైనట్లు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శారద తెలిపారు. జడ్జి శారద మాట్లాడుతూ కక్షిదారులు సులువు తరంగా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ వేదికలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా సివిల్ 14, క్రిమినల్ 60,ముందస్తు వేజ్యం 82, మొత్తం 82 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. వాటి విలువ రు.1,05,57, 000:00లు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బెంచ్ సభ్యునిగా వడ్డేంగుంట్ల ఏడుకొండలు వ్యవహరించగా, ప్రభుత్వ న్యాయవాది జి వెంకటేశ్వర్లు, మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి, సీనియర్ న్యాయవాదులు శీలం వెంకటేశ్వర్లు అందుగుల బాలజోజి, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక కట్టడాల పునరుద్ధరణ



నరసరావుపేట మేజర్‌న్యూస్: కొండవీడు కోటలో శిథిలమైన చారిత్రక కట్టడాలను పునరుద్ధరించేందుకు పల్నాడు అటవీశాఖ యోచిస్తోందని పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్. రామచంద్ర రావు అన్నారు. శనివారం ఆయన కొండవీటి కోట ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చారిత్రాత్మకంగా ముఖ్యమైన మరియు ఎక్కువగా సందర్శించే తూర్పు ప్రవేశద్వారం పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. దీని తర్వాత ఇతర చారిత్రక కట్టడాలను పునరుద్ధరించనున్నారు. పునరుద్ధరణ పనుల కోసం తమిళనాడు నుండి నైపుణ్యం కలిగిన కార్మికులను నియమించనున్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు డిఎఫ్ఓ క్షేత్ర పరిశీలనలో నరసరావుపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకట రమణ, కొండవీడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఓట్ల సమస్యలపై అఖిలపక్ష సమావేశం




నరసరావుపేట మేజర్‌న్యూస్: ఓట్ల తొలగింపు, అవకతవకలు వంటి పలు అంశాలపై ఎలక్షన్ కమిషన్ రోల్ అబ్జర్వర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. టీడీపీ నేతలు జివి ఆంజనేయులు, జూలకంటి బ్రమ్మారెడ్డి, చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో ఓట్ల అవకతవకల పై కలెక్టర్ శివ శంకర్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు జివి ఆంజనేయులు మాట్లాడుతూ బి.ఎల్.ఓ ల మీద వైసీపీ నేతలు ఒత్తిడి చేసి మాపార్టీ సానుభూతి పరుల ఓట్లను అక్రమంగా తొలగిస్తున్నారని, అధికారులు మా ఫిర్యాదు లపై కనీస చర్యలు తీసుకోవడం లేదన్నారు. మత్తుకుమల్లిలో బ్రతికున్న నలబై మంది ఓట్లు తొలగించారని, మేము పూర్తి ఆధారాలతో పిర్యాదు ఇస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని, వైసీపీ నేతలు బారీ ఎత్తున ఓట్ల అవకతవకలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు ఫిర్యాదు ఇవ్వగానే వెంటనే మా ఓట్లను అధికారులు తొలగిస్తున్నారని, వెల్లటూరు గ్రామంలో వైసీపీ నేతలు 160 దొంగ ఓట్లను చేర్చారన్నారు. ఓటమి భయంతోనే అధికార పార్టీ వారు దొంగ ఓట్లను చేర్చుకుంటున్నారని, తప్పులు చేసిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నూతన జాబితాలో మాకు అన్యాయం జరిగితే దాని పై తప్పకుండా మేము కోర్టుకి వెళ్తాం అని, ఇప్పుడు తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని విడిచిపెట్టమన్నారు. మాచర్ల టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రమ్మారెడ్డి మాట్లాడుతూ మేము దొంగ ఓట్ల పై పిర్యాదు చేస్తున్నా ఫలితం లేకుండాపోతుందని, ఓట్ల విషయంలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. మా ఓట్ల విషయంలో అధికారులు న్యాయంగా వ్యవహరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నరసరావుపేట టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ గడిచిన ఆరు నెలలుగా దొంగ ఓట్లపై మేము పోరాటం చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని, వైసీపీ ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే ఓటర్ లిస్ట్ వ్యవహారం జరుగుతుంద న్నారు. ఈ రోజు ఉన్న ఓటు రేపు ఉంటుందో లేదో అర్థం కావడం లేదని, ఓట్ల పై సామాన్యులు కూడా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మీ ఓటు పై మీరు జాగ్రత్త పడితే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లగడపాటి వెంకట్రావు, ముంద్రు సుబ్బారావు, గొట్టిపాటి జనార్దన్ బాబు, బండారుపల్లి విస్వేస్వరరావు, పూజల వెంకట కోటయ్య, గూడూరు శేఖర్, తెలుగు యువత నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, కుర్రి శివారెడ్డి, చింతా గంగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## రానున్నది మనందరి ప్రభుత్వం:డాక్టర్ చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్:రాష్ట్రంలో రానున్నది మన అందరి ప్రభుత్వమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.నరసరావుపేట పట్టణంలో 28,29 వార్డులో స్థానిక పాండురంగ,కుసుమ హరినాథ్ స్వామి దేవాలయ ప్రాంతంలో “బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమంలో బాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ అవినీతిని ఎండగట్టారు.ఆయన మాట్లాడుతూ వైసీపీ పెద్దలు ప్రజా సమస్యలను పక్కన పెట్టి కుల, మత, వర్గ, ప్రాంతీయ భేదాలు రెచ్చగొడుతున్నారన్నారు. కొత్త పెట్టుబడులు తీసుకురాక పోగా ఉన్న పరిశ్రమలు వెళ్ళగొడుతున్నారన్నారు.ప్రశ్నార్థకంగా మారిన రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ ఆలోచించి టీడీపీకి ఓటు వేయాలన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలు అందిస్తు వైసీపీ ఆధికారంలోకి వచ్చిన తరువాత కక్షలు, ఆరాచకాలు దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. పల్లెల్లో ప్రశాంతత లేకుండా పోయిందన్నారు.మళ్లీ గ్రామాల్లో శాంతి కనిపించాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 62 కేసులు పరిష్కారం

### న్యాయమూర్తి మురళీ గంగాధరరావు



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్: లోక్ అదాలత్ లో 62 కేసులు పరిష్కరించటం జరిగిందని పిడుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గంగాధరరావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ నందు 3 సివిల్ కేసులు,46 క్రిమినల్ కేసులు,3 మనోవర్తి కేసులు,2 గృహహింస కేసులు పరిష్కరించబడ్డా యని తెలిపారు. మొత్తం 62 కేసులకు సంబంధించి రూ.47,41, 458లు ఖక్షిదారులకు చెల్లించినట్లు పేర్కొన్నారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో పి మాణి క్యం, ఈసా ప్రేమ్, బి.అచ్చారావు, బార్ అసోసి యేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లోక్‌అదాలత్ కార్యక్రమం విజయ వంతానికి కృషిచేసిన న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు, బ్యాంకు తదితర అధికార సిబ్బందికి న్యాయమూర్తి గంగాధర రావు కృతజ్ఞతలు తెలిపారు.

## పంట నష్టం వివరాలు పంచాయతీ బోర్డులో పెట్టాలి

### బిజెపి గురజాల నియోజకవర్గ ఇంచార్జ్ అంబటి



దాచేపల్లి మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా నష్టపోయిన పంచాయతీ పంట నష్టం వివరాలు బోర్డులు పొందుపరచాలని బిజెపి గురజాల నియోజకవర్గ ఇన్చార్జ్ అంబటి నవ కుమార్ అన్నారు. నియోజకవర్గంలో సుమారు 30వేల ఎకరాల మిర్చి పంట, పత్తి 70వేల ఎకరాలు, వరి 20 వేలు ఎకరాలు సాగు చేస్తున్నారన్న ప్రాథమిక అంచనా ఉందన్నారు. ఏ పంట ఎంత మేరకు నష్టం జరిగిందన్న వివరాలు గత రెండు రోజుల నుంచి అడుగుతున్నట్లు తెలిపారు. అయితే నష్టం వివరాలు తెలియజేయడం లేదన్నారు. వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు ప్రతి గ్రామపంచాయతీలో వారి వారి గ్రామాలలో ఎన్ని ఎకరాలు ఈక్రాప్ చేశారు ఎన్ని ఎకరాలకు ఇన్సూరెన్స్ అయింది అది కూడా తెలియపరచవలసిందిగా కోరారు. గ్రామపంచాయతీ నోటీసు బోర్డులు ఎందుకు పెట్టటం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చొరవ తీసుకొని అధికారులను ఆదేశించాలని కోరారు. ఆ దిశగా అధికారులకి గైడెన్స్ ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు.ఇలా ప్రతి గ్రామ పంచాయతీలో మీరు గనక పెట్టకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 13వ తారీకు రోజు రౌండ్ టేబుల్ సమావేశం ఏసుకొని భారతీయ జనతా పార్టీ ముందుకు పోతుందని ఈ సందర్భంగా నవ కుమార్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ మర్రి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: జగ్గాపురం గ్రామానికి చెందిన సిరిగిరి శివకుమారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 4,50,000 చెక్ ను శనివారం శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ అందజేసారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు ఇతోధికంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభిత్వం అన్నారు. జగన్ మోహన్‌రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిగా చేయడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రితో పాటు పార్టీ నాయకులు దొప్పలపూడి హరిబాబు, అత్తోట శ్యామ్ ఉన్నారు.

## కార్తీక వనభోజనాలు



నరసరావుపేట మేజర్‌న్యూస్: రొంపిచర్ల గ్రామంలోని శ్రీ బాలాత్రిపుర సమేత శంకరస్వామి దేవస్థానంలో కార్తీక మాసం వనభోజనాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించిన ముప్పాళ్ళ నాగేశ్వరరావు



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామం నకు చెందిన కౌలు రైతు తుళ్ళి మిల్లి బ.సవ పున్నారావు మృతి చెందడంతో, బసవ పున్నారావు కుటుంబాన్ని శనివారం సిపిఐ. రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పరామర్శించారు. బసవ పున్నారావు కుటుంబాన్ని తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని, కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామానికి చెందిన బసవ పున్నా రావు కౌలు. పొలం చేసుకుంటూ జీవ నం కొనసాగిస్తున్నార న్నా రు. గతంలో పసుపు యార్డులో గుమస్తాగా విధులు నిర్వహిస్తూ పనులు లేకపోవడం తో గత నాలుగు సంవత్సరాలుగా పొలాన్ని కౌలుకు తీసుకొని, కౌలు సాగు చేస్తూ జీవనం, కొనసాగిస్తున్నారు. ఇటీవల వచ్చిన తుఫాను వలన, పంట లు నష్టం వాటిల్లిందన్నారు. తుఫాను వలన పంట పాడై పెట్టిన పెట్టుబడులు రాక ,బస వ పున్నారావు ఆత్మస్థైర్యం కోల్పోయి, దిగులుతో మానసిక ఒత్తిడికి. గురవడం జరిగిందన్నారు, బసవ పున్నా రావు పిల్లలను పాఠశాలలో చదివించాలని భార్య కు, ఉపాధి కల్పించి పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు .రాష్ట్రంలో నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 30,000 రూపాయలు వాణిజ్య. పంటలకు 50 వేల రూపాయలు నష్టపరి హారం అందించాలని ప్రభుత్వాన్ని ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. జిల్లా సిపిఐ కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో తుఫాను తాకిడికి వేలాది ఎకరాలు పంటలు నీటి పాలు అయినాయని, చేసిన అప్పులు తీరక రైతు కుటుంబాలు రోదిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఆ కుటుంబాలకు అండగా ఉండి, ఆర్థిక సహకారాన్ని అందించి ఆదుకోవాలని అన్నారు .నష్టపోయిన రైతాంగాన్ని ,పెట్టిన పెట్టుబడులు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే నష్టపోయిన రైతాంగం నకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుండి సిహెచ్ తిరుపతయ్య ,జాలాది జాన్ బాబు ,సిఐటిసి అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ మండల అధ్యక్షునిగా ఎంఎం ఖుద్దూస్ ఏకగ్రీవ ఎన్నిక



పొన్నూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పొన్నూరు మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శిలుగా ఎంఎం ఖుద్దూస్ మల్లంపాటి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలు నందు శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మండల శాఖలతో పాటు కాకుమాను మండల శాఖ సభ్యుల విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఏపీటీఎఫ్ కార్యవర్గ ఎన్నికలకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కె .బసవ లింగారావు నేతృత్వంలో ఎన్నికలఅధికారులుగా ఎం.వెంకటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీద్‌లు వ్యవహరించగా ఎన్నికల పరిశీలకునిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా వ్యవహరించగా పొన్నూరు మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు వారు తెలిపారు. పొన్నూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలుగా ఎంఎం ఖుద్దూస్ మల్లంపాటి వెంకటేశ్వర్లు లతోపాటు ఉపాధ్యక్షులుగా ఏ. శ్రీనివాసరావు, కె. సరళ కుమారి, జె .శ్రీనివాసరావు లు, కార్యదర్శిలుగా ఎం. శ్రీనివాసరావు, అన్వర్ బేగ్, కే. కస్తూరి, ఎన్. జార్జ్ లు, ఆడిట్ కమిటీ చైర్మన్ గా టి. అరుణ కుమార్ జిల్లా కౌన్సిలర్లుగా జి. శివరామకృష్ణ, కే .నరసింహారావు పి. బాలకృష్ణ, కిషోర్ షా ,షేక్ షహనాజ్, ఆర్.వెంకట్రావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎంఎం ఖుద్దూస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామన్నారు. 117 జీవోను, సిపిఎస్, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న ఉపాధ్యాయుల వ్యతిరేక విధానాలను ఆయన ఎండగట్టారు. వీరిని పలువురు ఉపాధ్యాయ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు ,పొన్నూరు పట్టణ, మండల, కాకుమాను మండలాల ఏపీపీఎఫ్ శాఖల బాధ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోసమే జాబ్ నాటక మారుతున్న సీఎం జగన్ : రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : "అడుగుదాం ఆంధ్ర : ఇది ఉద్యోగాల వేట – నిరుద్యోగుల మాట" పేరుతో తెలుగుయువత ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్,మెగాడిఎస్సి మరియు ఖాళీ పోస్టుల భర్తీ డిమాండ్ తో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో గుంటూరులోని ఉపాధి కార్యాలయం ఎదుట తెలుగుయువత శనివారం వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో యువత విద్యార్థులు నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలు అయిన జాబు క్యాలెండర్, మెగా డిఎస్సిలు, రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టుల భర్తీ చేయకుండా నాలుగున్నరేళ్లుగా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. యువజన ఓటర్లకు గాలం వేసేందుకు "ఆడుదాం ఆంధ్ర ఇది అందరి అట" పేరుతో కేవలం ఎన్నికల ప్రచార్భాటం కోసం యువతలో నైపుణ్యాన్ని బయటకు తీస్తామని నిరుద్యోగుల పట్ల వైకాపా ప్రభుత్వ మోసపూరిత వైఖరి అవలంబిస్తుందన్నారు. సాయి కృష ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా ఉపాధి కార్యాలయం ఎదుట "అడుగుదాం ఆంధ్ర :- ఇది ఉద్యోగాల వేట – నిరుద్యోగుల మాట" అని వ్రాసి ఉన్న టి షర్టులు ధరించి జాబులెక్క జగన్ పేరుతో ఉన్న బ్యాట్, పరిశ్రమలు పెట్టుబడులు ఉద్యోగ ఉపాధి నిరుద్యోగ భృతి ఎక్కడ అని వ్రాసి ఉన్న వికెట్లతో క్రికెట్ ఆడుతూ పూటగడవక వయోపరిమితి కోల్పోతున్న నిరుద్యోగ లోకానికి కావాల్సింది ఉద్యోగాలే కానీ ఆటలు కాదని "ఆడుదాం సరే – జాబులెక్కడ జగన్ పేరుతో వ్రాసియున్న ప్లకార్డులతో నిరసన తెలియజేసారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎవరి జీవితాలతో ఆడుకోబోతున్నారు నిరుద్యోగయువత జీవితాలతోనా..! అధికారంలోకి రాకముందు యువభేరీలలో రాష్ట్రంలో వివిధ శాఖల్లో 2.36 లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్లు ,మెగా డిఎస్సిలు మెడలు వచ్చి తెస్తామన్న ప్రత్యేక హోదా అంటూ నాడు మోసంచేసి నేడు ఆటలు ఆడుకుందాం అంటూ 100 రోజుల్లో ఎన్నికలు ఉన్నతరుణం మరోసారి మోసానికి తెర లేపారన్నారు. గడచిన నాలుగేళ్ళ కాలంలో ఆంధ్రప్రదేశ్లో ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు రాక ఇంట్లో వారికీ భారమయ్యి 1345 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారని కేవలం 2019లో 214 మంది, 2020లో 358మంది,2021లో 409 మంది, 2022లొ 364మంది బలవన్మరణాలు చెందితే వైకాపా ప్రభుత్వం చేసిన నోటిఫికేషన్ల జప్యం కారణంగా సుమారు 50,000 మంది వయోపరిమితి కోల్పోయారన్నారు. పెట్టుబడుల తీసుకురావటం పరిశ్రమలు స్థాపన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన వంటి వాటి పైన శ్రద్ద చూపకుండా ఆడుదాం ఆంధ్ర పేరుతో అట వస్తువుల పైన ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించుకొంటూ కేవలం ఎన్నికల ప్రచార ఆర్భాటాలకోసం సచివాలయాలు సిబ్బందితో ఇంటికొకరు ఆడాల్సిందే లేకుంటే చూడాల్సిందే అంటూ పాల్గొనాలని ప్రజానీకానికి హుకుం జారీ చేసి టార్గెట్లు ఇచ్చి బలవంతపు రెజిస్ట్రేషన్లతో నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకొని క్షేత్ర స్థాయి సిబ్బందికి హెచ్చరికలు సస్పెన్షన్లు చేస్తున్నారు. షేక్ నాగుల్ మీరా బాబు ,ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్ , అధికార ప్రతినిధి షేక్ షుకూర్, కార్యనిర్వాహక కార్యదర్సులు మన్నెం శ్రీనివాస్ రావు,షేక్ రషీద్, కార్యదర్సులు పఠాన్ అథావుల్లా ఖాన్,వేమా విజయకాంత్,మాచవరపు దాసు, ఐటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిది బెథమాల మణిరత్నం, గుంటూరు తూర్పు తెలుగుయువత ఉపాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటేష్,ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు నల్లూరి వంశి ,అధికార ప్రతినిధి ఉగ్గిరాల మార్కండేయులు, గుంటూరు పశ్చిమ తెలుగుయువత ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి మల్లికార్జునరావు, 47 డివిజన్ టిడిపి అధ్యక్షులు దాది గోపాల్,అబ్దుల్ రజాక్,కొల్లి నాగుల్, గుంటూరు పశ్చిమ వాణిజ్యవిభాంగం అధ్యక్షులు తల్లం శేఖర్, తెలుగుయువత నాయకులు చిక్కాల శివరామకృష్ణ, శొంఠినేని అనిల్ ,సన్నపు ఆదిత్య రెడ్డి,బొర్రా అజిత్,బుల్లా కుమార్ బాబు, సింగు నాగమల్లేశ్వరావు,యువత విద్యార్థులు నిరుద్యోగులు పాల్గున్నారు.

# శాంతి భద్రతలు పరిరక్షణ కు కృషి - సిఐ అన్వర్ భాష



గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని ఈస్ట్ సబ్ డివిజన్ కొత్తపేట పోలీస్ స్టేషన్ సీఐ అన్వర్ భాషా శాంతి భద్రతల పరిరక్షణకు నడుం బిగించారు. స్టేషన్ పరిధిలోని అత్యంత సమస్యాత్మకమైన రామిరెడ్డితోటలో వారాంతపు పర్యవేక్షణలో భాగం శుక్రవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కాలనీ వాసుల్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే 112, 100 లేదా కొత్తపేట పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని సిఐ ఆ ప్రాంత వాసులను కోరారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని చెప్పారు. ఆయన వెంట సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు.

# అమరలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి శ్రీమతి రోజా



గుంటూరు, మేజర్ న్యూస్ : కార్తీక మాసం సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా శనివారం అమరావతిలో పర్యటించారు. పంచారామాలలో ఒకటైన అమరలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి నంబూరు వసంత కుమారి, ఆలయ అధికారులు మంత్రి రోజాకి స్వాగతం పలికారు. మంత్రి రోజా, నంబూరు వసంతకుమారి ఆలయంలో కార్తీక దీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆలయ సంప్రదాయం మంత్రోచరణలతో ప్రకారం ఆశీర్వదించారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద మద్యం మత్తులో వ్యక్తి హల్చల్



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం మెట్ల పైన శనివారం గుర్తు తెలియని వ్యక్తి పూటుగా మద్యం సేవించి హల్చల్ చేశాడు. విగ్రహం మెట్ల పైన చొక్కా విప్పేసి బహిరంగంగా మూత్ర విసర్జన చేసి అంబేద్కర్ ను అవమానించాడు.ఈ తంతు చూసిన నెటిజన్ లు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సమాచారం అందుకున్న అర్బన్ పోలీసులు ఆ వ్యక్తిని క్రిందకు దింపి స్టేషన్ కు తరలించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ దళిత సంఘాలు జై భీమ్ కమిటీ సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ నందు ధర్నా చేపట్టారు. భారీ సంఖ్యలో అంబేద్కర్ వాదులు నిరసన తెలుపుతూ నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అవ్వటం జరిగింది. పోలీసుల హామీతో దళిత సంఘం నాయకులు విరమించారు.

## ఈనెల 12 నుంచి పోస్టల్ సిబ్బంది నిరవధిక సమ్మె



గుంటూరు, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత తపాలా ఉద్యోగులు సమ్మె సైరన్ మోగించారు. ఈనెల 12వ తేదీ నుంచి సమ్మె చేయాలని నిర్ణయించారు. ఎంతో కాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. యూనియన్ నాయకులు ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో పర్యటించి తపాలా సిబ్బందికి సమ్మె చేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తున్నారు. సమ్మెలో భాగంగా గత రెండు రోజుల నుంచి తెనాలి పోస్టల్ డివిజన్ లోని అన్ని పోస్టల్ డిపార్ట్మెంట్ ఆఫీసులు, వాటి కింద ఉన్న బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న సిబ్బందికి సమ్మె ఆవశ్యకతను వివరిస్తున్నారు. ఇప్పటికే తెనాలి డివిజన్లోని ఏ ఐ జి డి ఎస్, ఎన్ యు జి డి ఎస్ నాయకులు, సమ్మె విషయాన్ని వివరించారు, ఈ సమావేశాల్లో కామ్రేడ్ డి ఎస్ ఎన్, మల్లికార్జున్, విజయ్ కుమార్, చాచా, కోటేశ్వరరావు, రవికుమార్, శివయ్య, సత్యనారాయణ, పోతురాజు, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల దుగ్గిరాల యూనిట్ సంఘం సమావేశం



దుగ్గిరాల మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దుగ్గిరాల యూనిట్ సమావేశం శనివారం దుగ్గిరాలలో యూనిట్ సంఘం అధ్యక్షులు అందే బాలచంద్రమౌళి. అధ్యక్షతన జరిగింది. దుగ్గిరాల యూనిట్ కార్యవర్గంలో టి మనోహర్ రెడ్డి ఎస్ ఎన్ జి వలి ని . ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనిట్ అధ్యక్షులు అందే బాలచంద్రమౌళి తెలిపారు .కార్యదర్శిగా టి మనోహర్ రెడ్డి ,ఉపాధ్యక్షు లుగా. ఎస్ ఎం జి వలి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా బాలచంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పూర్ణ ప్రసాద్ ,వంక దార సుబ్బారావు తెనాలి యూనిట్ సహాధ్యక్షులు శివరాత్రి శ్రీనివాసరావు ,సిహెచ్.ఓ ఎస్. జానమ్మ సంయుక్త కార్యదర్శి బొల్లంపల్లి బుజ్జి, పోతుల సుజాత, ఎస్. శ్రీనివాసరావు, కె.నటరాజ్ తదితరులు పాల్గొన్నారు బదిలీపై వెళ్లిన బదిలీపై వెళ్లిన సంగం దుగ్గిరాల యూనిట్ కార్యవర్గం లో కార్యదర్శి మనోహర్ రెడ్డి.

## పెదకొండూరు గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ నమోదు కార్యక్రమం



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని పేద కొండూరు . గ్రామంలో శనివారం తెలుగుదేశం జనసేన పార్టీల ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ను నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు .స్థానికంగా ,ఇల్లు లేని నిరుపేదలకు ,సొంత ఇల్లు ఇచ్చే విషయంపై వివరాలను నమోదు చే.య డంతో పాటు భవిష్యత్తు గ్యారెంటీ పత్రాలను ఇంటింటికీ అందజేశారు .ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత ,మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు. కుం,పటి వెంకటరత్నం , మొ లబంటి ధనుంజయరావు, పసుపులేటి సాయి చైతన్య ,కొండలరావు, టి .అశోక్. సుందరయ్య ,ఎం. అశోక్, కే .వినోద్ ,నరసింహ, రమేష్, కే. వంశీ ,మూర్తి ,మణికంఠ ,జాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి దూరమవుతున్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రాజకీయాలు శరవేగంగా మారడంతో పాటు 20 24 లో జరిగే ఎన్నికలకు ప్రధాన పార్టీలు ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధపడుతున్నారు. జిల్లాలోని ..17 నియోజకవర్గాల్లో ఎవరికి వారుగా తమ సత్తాని సాటేందుకు ఎదుటివారిని ఢీకొనేందుకు నడుంబిగిస్తున్నారు. అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలు పార్టీల సైతం ఆయా నేతలకు. దశా దిశ నిర్దేశాలు చేస్తూ ఎలెక్ట్‌గా ఉండాలని, చేతికి అంది వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవద్దంటూ ప్రజలకు ,కార్యకర్తలకు, పార్టీ కార్యాలయమునకు దగ్గరగా ఉండాలని హితవు. పలుకుతున్నారు .దీంతో పార్టీల పరంగా ప్రజల వద్దకు బారులు తీరుతూ ప్రజల మనసుల్లో మెలిగే విధంగా పట్టికను, ప్రిపేర్, చేసి ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 53 రోజులుగా జైలు జీవితం గడిపి ప్రజల్లోకి నిప్పులాగా వచ్చి ప్రజలకు నిజం చెప్పి ప్రజాబాట పట్టారు. దీనికి తోడు తుఫాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను పంట పొలాలను ప్రత్యక్షంగా చూసేందుకు పర్యటనకు నడుము బిగించారు .పర్యటనలో మాట్లాడుతూ చేయని తప్పులకు అనవసరంగా జైలులో పెట్టార ని నిజం నిప్పులాగా ఉంటుందని మీరందరూ ధైర్యాన్ని, కొండంత భరోసా ఇచ్చారు. నా వెన్నంటేనే నిలిచారని మీ అభిమానం ఎప్పుడు గుండెల్లో పదిలంగా ఉంటుందని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు జరగబోయే ఎన్నికల్లో విజయం పొందేందుకు కృషి చేయాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానంటూ నాయకుల్లో ,కార్యకర్తల్లో ,మాజీ మంత్రులలో శాసనసభ్యులలో జోష్ నింపారు. మరోవైపు యువ గళ రథసారధి నారా లోకేష్ యువతలో ఉత్తేజం నింపుతూ ,నాలుగు వందల రోజులు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్రను ఈ నెల చివర్లో ముగింపు పలగడంతో రాష్ట్రంలోని దేశం పార్టీ అభిమానులు, కార్యకర్తల్లో, నాయకులలో రెట్టింపు ఉత్సాహాన్ని నింపింది .దీనితో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గ్రాఫ్ పెరగడంతో ఊహించని విధంగా తెలుగుదేశం పార్టీకి బ్రేకులు పడడం జరిగింది .చంద్రబాబును జైలుకు పంపడం, నారా లోకేష్ కు నోటీసులు అందడంతో పార్టీ క్యాడర్ . ఖంగు తినడంతో పాటు పార్టీ క్యాడర్లో కొంత మార్పు జరిగినది. ఈ నేపథ్యంలోని మండల పార్టీకి తాకిడి తగ్గింది .పార్టీ కార్యాలయానికి తాకిడి తగ్గి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కాలినడకలు తగ్గాయి .ఆ దరిమిలా నేటి వరకు మండల పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, వివిధ అనుబంధ సంస్థల అధ్యక్ష ,కార్యదర్శులు రాకపోకలు తగ్గినప్పటికీ అధికార పార్టీ పోకడలను. తగ్గించేందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసేందుకు రోడ్డుపైకి వచ్చి నిరసనలు, ధర్నాలు, నిర్వహించి తెలుగుదేశం పార్టీ ప్రజల్లో ఉన్నట్లుగా గుర్తించే విధంగా కదలికలు .తెచ్చారు . కానీ పార్టీ కార్యాలయంలో సందడి తగ్గి కేవలం పార్టీ పిలుపుమేరకు ,కార్యక్రమాలను నిర్వహించడం మినహా రెగ్యులర్ గా పార్టీ వైపు కన్నెత్తి చూసే నాయకుల కమిటీ కరువైంది . నూతన సంవత్సరము.లో జరిగే ఎన్నికలకు ఎంత దూరం లేనప్పటికీ, ముచ్చటగా మూడు నెలల సమయం ఉండడం ,పార్టీ కార్యాలయం నుండి వర్తమానాలు పిలుపు లు లేకపోవడంతో దేశం పార్టీకి పూర్వవైభవం లోపిస్తున్నట్లుగా తెలస్తుంది. అనుకున్న 'కల 'ను నిజం చేసేందుకు నిర్విరామంగా ప్రతి ఒక్కరూ త్రికరణ శుద్ధిగా మండల కమిటీ ఆహ్వానించిన ,ఆహ్వానం లేకపోయినా పార్టీపై నమ్మకం ఉంచి ,పని చేస్తేనే ఫలితం ఉంటుంది .. ప్రజా సమస్యల కోసం ,ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ,కృషి చేస్తేనే పోరుగు రాష్ట్రంలో అప్పటివరకు అధికారంలో ఉన్న కుటుంబ వ్యవస్థను కూల్చారని ,అదే కోవ లో పార్టీ కోసం కృషి చేసే దిశగా మండల పార్టీకి దగ్గరయ్యే విధంగా సమా లోశనల నేపథ్యంలో జిల్లా నాయకత్వం కాస్తంత శ్రద్ధ చూపి, ముందుకు వెళితేనే మండలంలో తెలుగుదేశం పార్టీకి జయం కలుగుతుంద నేది సత్యం.

## గంటలమ్మ చెట్టువీధి శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన ఆధ్యాత్మిక యాత్ర



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక గంటలమ్మ చెట్టు వీధిలో కొలువుదీరి శతాబ్ద కాలంగా పూజలు అందుకుంటున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నుండి శనివారం పవిత్ర ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభం కానుంది. ఈ మేరకు దేవస్థాన అధ్యక్షులు కొత్తూరీ వెంకట నరసింహారావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆర్య వైశ్యుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న ప్రొద్దుటూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి దేవస్థాన పాలకవర్గం నేతృత్వంలో పసుపు, కుంకుమ, చీరెతో పాటు 54 రకముల విశిష్ట పూజా కైంకర్యములు సారే గా అమ్మవారికి సమర్పిస్తామని నరసింహారావు తెలిపారు. అనంతరం అమ్మవారినికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వెల్లడించారు. శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దివ్య ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని ఈ సారె కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహానందిస్వరుడు,వీరభద్ర స్వామిలను దర్శించి ఆశీస్సులు పొందుతామన్నారు. ఈవ్యాత్రలో కార్యదర్శి తెల్లాకుల లక్ష్మీ గురుప్రసాద్,కోశాధికారి పెనుగొండ శ్రీనివాసరావు, దోగిపర్తి సుజాత, కొత్తూరి రత్నకుమారి,తెల్లాకుల సీత,పెనుగొండ లక్ష్మి,సేవా కార్యక్రమ సభ్యులు బయలుదేరి అమ్మవారిని దర్శించుకుంటారని వెంకట నరసింహారావు తెలిపారు.

## రైతన్నను నట్టేట ముంచిన తుఫాన్ రైతులందరినీ ప్రభుత్వమే ఆదుకోవాలి : ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రకృతి విపత్తుకు మానవ తప్పిదం తోడవడం వల్లే రైతులకు తీవ్ర నష్టం జరిగిందని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆరోపించారు చేతికొచ్చిన పంట నేల పాలైన రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు తుఫాన్ నుండి పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు పొన్నూరు నియోజకవర్గంలో మిచాంగ్ తుఫాను ప్రభావంతో పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని పొన్నూరు మాజీ శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు పొన్నూరు నియోజకవర్గంలోని మండలాల్లో మిచాంగ్ తుఫాను వలన కురిసిన భారీ వర్షాలు వలన నీట మునిగిన పంటలను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలుత పెదకాకాని మండలంలోని వెంకటకృష్ణాపురం ఉప్పలపాడు గొల్లమూడి పెదకాకాని వెనిగండ్ల గ్రామాల్లో నీరు నిలిచిన వరి పొలాలను, పెదకాకానిలో ఉరకెత్తిన మిరప పొలాలను నరేంద్ర కుమార్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వరి పంటను సాగు చేసిన రైతులు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షం వలన చేతికి వచ్చిన పంట నీట మునిగిందని, కౌలుకు సాగు చేయటం వలన కౌలు, పెట్టుబడి కలిపి ఎకరానికి దాదాపు రూ.80,000 వరకు నష్టం వచ్చిందన్నారు. వరి కంకులు నీటిలో నానటం వలన మొలకలు వచ్చి సగానికి సగం కూడ దిగుబడి రాదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సకాలంలో స్పందించి పొలంలో ఉన్న నీటిని వేగవంతంగా తరలించేందుకు చర్యలు తీసుకోకపోవడం వలన నష్టం మరింత తీవ్రమైందని రైతులు నరేంద్ర దృష్టికి తీసుకువచ్చారు అధికారులు పోలాలు వద్దకు వచ్చి నష్ట పరిహారాన్ని నమోదు చేయడం లేదని. డ్రైనేజీ అడ్డంకుల వలన ఇప్పటికీ పోలాల్లో నిలిచిన నీటిని వెంటనే వెలుపలకు పంపించేలా చర్యలు తీసుకోలేదని రైతులు వాపోయారు రైతు భరోసా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటివరకు నీట మునిగిన పొలాల మొహం చూసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు జరిగిన పంట నష్టాన్ని నమోదు చేయలేదన్నారు . కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తుఫాను వస్తుందని ముందస్తు సమాచారం ఉన్న ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతోని నష్టం తీవ్రత ఎక్కువగా ఉందని అన్నారు పంట కాలువలను డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయకపోవడం వల్లనే వర్షపు నీరు పొలాల్లోకి వెళ్లి పంటలు మునిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమి లేదన్నారు రైతుల బాధలు గమనించిన నరేంద్ర కుమార్ అక్కడినుండి ఫోన్లో పలువురు వ్యవసాయ అధికారులతో మాట్లాడారు జరిగిన పంట నష్టాన్ని ప్రతి ఎకరాన్ని నమోదు చేసి రైతులకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు నరేంద్ర కుమార్ వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురలీకృష్ణ ధూళిపాళ్ల వెంకటేశ్వరరావు బూసి బాబు సాంబశివరావు కుక్కల మల్లికార్జున్ రావు దర్శి భాస్కరరావు బోయపాటి రామ్మోహన్ కోసూరు పూర్ణచంద్రరావు అలా శీను పెండ్యాల శ్రీకాంత్ పెండ్యాల నాగేశ్వరరావు సాంబయ్య తదితరులు ఉన్నారు.

# జనరల్ సైన్స్

## APPSC, TSPSC


### గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

# గ్రహాలు

❍ ఈ విశ్వం యందు కోటానుకోట్ల గెలాక్సీలు ఉన్నాయి. ఒక్కొక్క గెలాక్సీ యందు కోటానుకోట్ల నక్షత్రములుంటాయి.

❍ మనం నివసించుచున్న గెలాక్సీని పాలపుంత లేదా ఆకాశగంగ అని పిలుస్తారు.

**సౌరకుటుంబము :** సూర్యుడు మరియు సూర్యుని చుట్టూ పరిభ్రమించుచున్న గ్రహాలను కలిపి సౌరకుటుంబము అంటారు.




❍ సౌరకుటుంబం యందు గల గ్రహాల చలనము గూర్చి 2 సిద్ధాంతాలు ప్రతిపాదించారు.

1. **భూకేంద్ర సిద్ధాంతము :** ఈ సిద్ధాంతము టాలెమీ అను శాస్త్రవేత్త ప్రతిపాదించారు. దీని ప్రకారం సూర్యుడు, చంద్రుడు మరియు మిగిలిన గ్రహములన్నీ కలిసి భూమిని కేంద్రముగా చేసుకొని భూమి చుట్టూ పరిభ్రమిస్తున్నాయి.
2. **సూర్యకేంద్రక సిద్ధాంతం :** 16వ శతాబ్దంలో కోపర్నికస్ (గణితశాస్త్రవేత్త) ప్రతిపాదించాడు. దీనిప్రకారం గ్రహములన్నియు సూర్యునిచుట్టూ పరిభ్రమించుచున్నాయి. ఈ సిద్ధాంతమును గెలీలియో సమర్థించాడు.

❍ నోట్ : మనదేశంలో పూర్వకాలం యందు జన్మించిన గొప్ప ఖగోళ శాస్త్రవేత్తల్లో ముఖ్యులు 1) ఆర్యభట్ట (2) భాస్కరాచార్యుడు (3) బ్రహ్మగుప్తుడు (4) వరాహమిహిరుడు. వీరు గణితం యందు కూడా ప్రావీణ్యత సంపాదించారు.

**కెప్లర్ గ్రహగతుల నియమాలు :** సౌరకుటుంబం యందు గల గ్రహముల చలనమును వివరించుట కొరకు కెప్లర్ 3 నియమములను ప్రతిపాదించాడు.

❍ **మొదటి నియమము :** సూర్యుడిని నాభిగా చేసుకొని సూర్యుని చుట్టూ పరిభ్రమించుచున్న ప్రతి గ్రహము దీర్ఘవృత్తాకార మార్గములో పరిభ్రమిస్తుంది. ఈ నియమం నుండి సూర్యుని చుట్టూ పరిభ్రమించుచున్న గ్రహాల కక్ష్యను తెలుసుకోవచ్చు. అందువలన ఈ నియమమును కక్ష్యా నియమం అని అంటారు.

❍ **రెండవ నియమం :** సూర్యుడు మరియు గ్రహమును కలుపుచున్న వ్యాసార్థ సదిశ అనునది సమానకాలంలో సమాన విస్తీర్ణములను చిమ్ముతుంది. ఈ నియమంను విస్తీర్ణ నియమం అని కూడా అంటారు.

రెండవ నియమం అనునది కోణీయ ద్రవ్యవేగ నిత్యత్వనియమం అను సూత్రం ఆధారంగా ప్రతిపాదించబడినది.

❍ కోణీయ ద్రవ్యవేగం $L=mvR$

$L/R=mv$

$v \propto 1/R$

m- గ్రహం ద్రవ్యరాశి, v- గ్రహం వేగం

R - గ్రహం కక్ష్యా వ్యాసార్థం

❍ **మూడవ నియమం :** సూర్యుని చుట్టూ పరిభ్రమించుచున్న ఒక గ్రహం యొక్క ఆవర్తనాకాల వర్గం అనునది సూర్యుని నుండి గ్రహానికి గల దూర ఘనానికి అనులోమానుపాతంలో ఉంటుంది.

$T^2 \alpha R^3$

❍ 3వ నియమం ప్రకారం సూర్యుడి నుండి వేరువేరు దూరాలలో ఉన్న గ్రహం యొక్క ఆవర్తన కాలాలు (సం.ర కాలాలు) వేరువేరుగా ఉన్నాయని తెలియుచున్నది.

❍ సూర్యునికి దగ్గరగా ఉన్న బుధగ్రహం యొక్క సం.ర కాలం భూమితో పోల్చినపుడు కేవలం 88 రోజులు మాత్రమే.

❍ మరుగుజ్జు గ్రహంగా భావించబడుతున్న ప్లూటో అనుగ్రహం సూర్యుని చుట్టూ ఒకసారి పరిభ్రమించ దానికి పట్టు సమయం భూమితో పోల్చినపుడు 248 సం.లు.

**న్యూటన్ విశ్వగురుత్వాకర్షణ బల నియమం :**

ఈ విశ్వంలో ఏవేని రెండు కణాల మధ్య గల ఆకర్షణ బలం అనునది వాటి ద్రవ్యరాశుల లబ్దానికి అనులోమానుపాతంలోను, మరియు వాటిమధ్య గల దూర వర్గానికి విలోమానుపాతంలో ఉంటుంది.

$F \propto m1m2/d^2$

$F= G [(m1m2)/d2]$

$G=F.d2/m1m2$

ప్రమాణాలు : $Nm^2/Kg^2$ (or) $Nm^2.kg^{-2}$


$G = 6.67 \times 10\text{-}11Nm^2/Kg^2$


ఈ విలువను హెన్రీ కెవిండిష్ నిర్ధారించాడు.

**అనువర్తనాలు :**

1. సౌరకుటుంబంలోసూర్యునిచుట్టూ పరిభ్రమించుచున్న గ్రహాలు లేదా గ్రహాల చుట్టూ పరిభ్రమించుచున్న ఉపగ్రహాలకు కావలసిన అభికేంద్రబలము వాటి మధ్య గల విశ్వగురుత్వాకర్షణ బలాలు సమకూర్చుతాయి.
2. సూర్యుడు మరియు చంద్రుడు యొక్క విశ్వగురుత్వాకర్షణబలాలు వలన సముద్రం యందు ఆటుపోటు ఏర్పడుచున్నాయి.

**భూమి గురుత్వాకర్షణబలం :** ఈ విశ్వంలో ద్రవ్యరాశిని కలిగివున్న ప్రతి వస్తువు ఇతర వస్తువులను తన కేంద్రం వైపు ఆకర్షిస్తుంది. భూమి కూడా ద్రవ్యరాశిని కలిగి ఉన్న ఒక గోళం కావడం వలన ఇతర వస్తువులను తన కేంద్రం వైపు ఆకర్షిస్తుంది. ఈ బలమును భూమి గురుత్వాకర్షణ బలము అని అంటారు.




**భూమి గురుత్వాకర్షణ క్షేత్రము :**

భూమి చుట్టూ ఎంత పరిధి వరకు దాని గురుత్వాకర్షణబల ప్రభావం విస్తరించి ఉంటుందో ఆ పరిధిని గురుత్వాకర్షణ క్షేత్రము అని అంటారు.

నోట్ : సహజ ఉపగ్రహమయిన చంద్రుడు మరియు మానవుడు ప్రయోగించుచున్న కృత్రిమ ఉపగ్రహాలన్నీ ఈ క్షేత్రములో ఉన్నాయి.

❍ **భూమి గురుత్వ త్వరణము** (g) : ఒక స్వేచ్ఛా పతన వస్తువునకు భూమి గురుత్వాకర్షణ బలం వలన కలుగు త్వరణమును భూమి గురుత్వత్వరణము (g) అని అంటారు.

g యొక్క సగటు విలువ 9.8 మీ/సె$^2$

నోట్ : ఒక వస్తువు స్వేచ్ఛగా క్రిందకిపడుచున్నపుడు దాని వేగం పెరుగుతుంది. కాబట్టి ఈ సందర్భంలో భూమి గురుత్వత్వరణమును ధనాత్మకంగా (+g) తీసుకుంటారు.

❍ ఒక వస్తువును నిట్టనిలువుగా పైకి విసిరినపుడు క్రమంగా తగ్గటం వలన దానికి ఋణత్వరణం ఉంటుంది. కాబట్టి ఈ సందర్భంలో భూమి గురుత్వత్వరణమును ఋణాత్మకంగా (-g) తీసుకుంటారు.

**భూమి గురుత్వత్వరణంలో మార్పు రావడానికి గల కారణాలు :**

1. భూమి ఆకారమునుబట్టి గురుత్వత్వరణ విలువలు మార్పు :

ఎ. ఒక ప్రదేశం వద్ద గల భూమి గురుత్వత్వరణం $(g)=GM/R^2$

$g \propto 1/R^2$

R= భూమి వ్యాసార్థం, M= భూమి ద్రవ్యరాశి

❍ భూమి తనచుట్టూ తాను పరిభ్రమించడం వలన ధృవాల వద్ద వాలూగా ఉంటుంది. వ్యాసార్థం తక్కువగా ఉంటుంది కాబట్టి భూమి గురుత్వత్వరణం విలువ ఇక్కడ గరిష్ఠం. అందువలన వస్తువు భారం కూడా గరిష్ఠం.(w=mg)

❍ భూమధ్యరేఖ వద్ద భూమి ఉబ్బెత్తుగా ఉండటం వలన దాని వ్యాసార్థం ఎక్కువగా ఉండి గురుత్వ త్వరణం విలువ తక్కువగా ఉంటుంది. అందు వలన వస్తువు భారం కూడా తక్కువగా ఉంటుంది.

2. **భూమి ఉపరితలం నుండి వస్తువు పొందిన ఎత్తుతో పాటు దాని గురుత్వత్వరణ విలువలో మార్పు :**

భూమి ఉపరితలం పైన ఉన్న ఒక వస్తువును కొంత ఎత్తుకు తీసుకొని వెళ్ళినపుడు దాని గురుత్వత్వరణం

$g^1 = g (1-2h/R)$




❍ఈ సమీకరణం ప్రకారం భూమి ఉపరితలం నుండి పైకి వెళు చున్న వస్తువు యొక్క గురుత్వత్వరణం తగ్గుతుంది. అందువలన వస్తువు యొక్క భారం కూడా తగ్గుతుంది.

❍ఒకవేళ వస్తువును భూమి వ్యాసార్థంలో సగం ఎత్తు వద్ద వస్తువు గురుత్వత్వరణం శూన్యం. అనగా వస్తువు భారం కూడా శూన్యం. (భారరహిత స్థితి)

❍విశ్వాంతరాళంలోకి వెళ్ళిన వ్యోమగాములు అంతరిక్షనౌకలు, ఉపగ్రహాలు మొదలైనవి భారరహిత స్థితిని పొందుతాయి.

❍**లోతుతో పాటు గురుత్వత్వరణంలో మార్పు :**

భూమి ఉపరితలం పైన గల ఒక వస్తువును కొంత లోతు లోపలికి తీసుకొని వెళ్ళినపుడు దానిపైన గల గురుత్వత్వరణం

$g^1 = g (1-d/R)$

d = వస్తువు పొందిన లోతు.

❍ఒకవేళ ఏదైనా ఒక వస్తువు భూమి కేంద్రం వద్దకు తీసుకొని వెళ్ళినట్లయితే అది పొందిన లోతు అనునది భూమి వ్యాసార్థమునకు సమానంగా ఉంటుంది. (d=R)

❍ భూమి గురుత్వత్వరణం $g^1 = g (1-R/R)$

$g^1 = 0$

❍ కాబట్టి భూ కేంద్రం వద్ద వస్తువు భారం శూన్యము.

❍ అక్షాంశములను బట్టి మరియు స్థానిక పరిస్థితులను బట్టి కూడా భూమి గురుత్వత్వరణం మార్పు చెందుతుంది.

❍ ఒక ప్రదేశంలో ఉన్న భూమి గురుత్వత్వరణ విలువను లెక్కించుట కొరకు ఎట్వినాస్ బాలెన్స్ లేదా లఘు లోలకమును ఉపయోగిస్తారు.

❍ ఒక లఘులోలకమును విశ్వాంతరాళములోనికి లేదా భూమి కేంద్రం వద్ద తీసుకొని వెళ్ళినపుడు అక్కడ ... 0 కాబట్టి లఘులోలకం యొక్క ఆవర్తనకాలం అనంతం.

లఘులోలక పౌనఃపున్యం $1/t = 1/\alpha = 0$

**పలాయన వేగం :**

❍ ఏదైనా ఒక వస్తువును భూమి ఆకర్షణ పరిధిని దాటి శాశ్వతముగా విశ్వాంతరాళం లోనికి పంపించు టకు కావలసిన కనీస వేగమును పలాయన వేగం అని అంటారు.

పలాయన వేగం $v= \sqrt{2gr}$

❍పలాయనవేగం అనునది రాకెట్ ద్రవ్యరాశి, ఉపగ్రహం యొక్క ద్రవ్యరాశి మరియు రాకెట్‌ను ప్రయోగించుచున్న కోణంపైన ఆధారపడి ఉండదు. కేవలం గ్రహం యొక్క ద్రవ్యరాశి, వ్యాసార్థం, గురుత్వత్వరణం మొదలైన అంశాలమీద ఆధారపడి ఉంటుంది.

❍చంద్రుడి పైన గల పలాయన వేగం కేవలం 2.42 కి.మీ./సె. కాబట్టి పలాయన వేగం తక్కువగా ఉండడం వల్ల చంద్రుడి పై ఉన్న వాతావరణంలోని వాయుకణాలు తమంతట తాముగా విశ్వాంతరాళం లోకి వెళ్ళిపోయినవి. కాబట్టి చంద్రునిపైన ఎటువంటి వాతావరణము లేదు. అదే సమయంలో చంద్రుడిపైన వాతావరణమును సృష్టించుట కూడా వీలు కాదు.

**కక్ష్యా వేగము :** భూమి చుట్టూ ఒక నిర్దిష్ట కక్ష్య యందు పరిభ్రమించవలయుననిన ఆ వస్తువునకు కావలసిన కనీస వేగమును కక్ష్యావేగము అని అంటారు.

**భూమి విషయంలో కక్ష్యావేగము**

❍ కక్ష్యావేగము కూడా ఉపగ్రహం యొక్క ద్రవ్యరాశి, పరిభ్రమించుచున్న కక్ష్యాకోణం పైన ఆధారపడి ఉండదు.

**ఉపగ్రహములు :**

❍ ఈ విశ్వంలో పెద్ద వస్తువుల చుట్టూ పరిభ్రమించు చున్న చిన్న వస్తువులను ఉపగ్రహాలు అని అంటారు. వీటిని 2 రకాలుగా వర్గీకరించవచ్చు.

**సహజ ఉపగ్రహాలు :** ఈ విశ్వంలో గ్రహాలతో పాటు ఏర్పడి వాటిచుట్టూ పరిభ్రమించుచున్న ఉపగ్రహాలను సహజ ఉపగ్రహాలు అని అంటారు.

ఉదా. : చంద్రుడు

❍ సౌరకుటుంబంలో ఇప్పటివరకు కనుగొనిన సహజ ఉపగ్రహాలలో బృహస్పతి ఉపగ్రహం అయిన గనిమెడ అనునది అతిపెద్ద ఉపగ్రహం.

❍ 2006 ఆగష్టు 24 న ప్లూటోను గ్రహం నుండి తొలగించారు.

❍ భూమిని పోలిన ఉపగ్రహం – టైటాన్ (శనిగ్రహం యొక్క ఉపగ్రహం)

**కృత్రిమ ఉపగ్రహాలు :**

మానవుడు రాకెట్ల సహాయంతో అంతరిక్షంలోనికి ప్రవేశపెట్టిన ఉపగ్రహాలను కృత్రిమ ఉపగ్రహాలు అని అంటారు.

ఉదా. : ఆర్యభట్ట, భాస్కర-1,2, ఐ.ఆర్.ఎస్. మొదలైనవి.

❍భూమికి అతి సమీపములో పరిభ్రమించుచున్న కృత్రిమ ఉపగ్రహం యొక్క ఆవర్తనాకాలం 84.6 ని.లు లేదా సుమారు 5000 సెకన్లు.

**భూ స్థిర ఉపగ్రహాలు :** ఏదైనా ఒక ఉపగ్రహంను భూమి ఉపరితలం నుండి 36,000కి.మీ. ఎత్తులోనికి తీసుకెళ్ళినపుడు అది భూమి చుట్టూ ఒకసారి తిరిగి రావటానికి పట్టు కాలము 24గం.లు.

ఈ ఉపగ్రహం భూమి కేంద్రం నుండి పొందిన ఎత్తు

$S=h+R =36000+64000=42,400KM$

❍ఈ ఉపగ్రహం భూమధ్యరేఖను ఆధారంగా చేసుకొని భూమి చుట్టూ పరిభ్రమిస్తుంది. దీనిని సమాచార రంగంలో ఎక్కువగా ఉపయోగించుచున్నాము. కాబట్టి దీనిని సమాచార లేదా కమ్యూనికేషన్ లేదా పార్కింగ్ ఉపగ్రహం అని కూడా అంటారు.

ఉదా.:మనదేశం ప్రయోగించు చున్న ఇన్‌శాట్ ఉపగ్రహాలు.



Dr. P.Harish,
Director
Perfect Academy,
Hyderabad

## పంట పొలాలు పరిశీలించిన భాజపా నాయకులు



తాడికొండ మేజర్ న్యూస్ : ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామంలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న మిర్చి, ప్రత్తి పొలాలను మండల బిజెపి నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు వనమా నరేంద్ర మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకొని నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గొర్రెపాటి చంద్రశేఖర్ ,చందు సాంబశివరావు , ఈదర శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి రావూరు నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## గోళ్ళ శ్యామ్ ముఖర్జీని పరామర్శించిన ఎమ్మెల్యే కిలారి



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండల సీనియర్ నాయకులు గోళ్ళ జోసెఫ్ మరియు గోళ్ళ శ్యాం ముఖర్జీ తల్లి అన్నపూర్ణమ్మ (91) శనివారం స్వర్గస్తులైన కారణంగా అన్నపూర్ణమ్మ గారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పూలదండలతో పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య నివాళులర్పించారు అనంతరం గోళ్ళ శ్యామ్ ముఖర్జీ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఎమ్మెల్యే వెంట బందెల ఉదయ్ శంకర్ రాఘవ తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ బ్రిడ్జితో కళ్లం ఒప్పందం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు చౌడవరం లోని కళ్లం హరనాధరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ముఖ సాఫ్ట్వేర్ కంపెనీ స్మార్ట్ బ్రిడ్జి ఏడ్యు టెక్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్ ఉమాశంకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం ఓ యు ( ఒప్పందం) లో భాగంగా స్మార్ట్ బ్రిడ్జి ఏడ్యు టెక్ కంపెనీ కళ్లం హరనాధరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఇంటర్న్షిప్ లుతో పాటు మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కంపెనీ ప్రతినిధి జయ ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎస్ బి రెడ్డి, కళాశాల ఉపాధికల్పన అధికారి డాక్టర్ పి ఎల్ మాధవ రావు మరియు ఇంజనీరింగ్ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేత



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 52వ డివిజన్ నాయకులు రామిశెట్టి రాజేశ్వరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) టీడీపీ అధ్యక్షులు మన్నిపాటి శ్రీనివాస్,పార్లమెంట్ నాయకులు మేళం సైదయ్య,టీడీపీ రాష్ట్ర నాయకులు కసుకుర్తి హనుమంతరావు,మునగా గణపతి, అయ్యప్ప,మైనం లక్ష్మీనారాయణ, యూనిట్ ఇంచార్జి రావేళ్ల వెంకటయ్య ద్వారా శనివారం ఆర్థిక సహాయం అందజేశారు.

# మద్యం సిండికేటుకు మూల విరాట్ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యే



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మద్యం సిండికేట్లో తలెత్తిన విభేదాలే హత్యకు దారితీసాయనే అనుమానాన్ని వారు వ్యక్తం చేశారు.ఒక్కొక్క బార్ కు 15 లక్షలు ఎమ్మెల్యే తీసుకున్నట్లు వారు ఆరోపించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ 4 బారుల్లో 2 బార్ల చెందిన యజమానులను బెదిరించి వైసీపీ నాయకులకు చెందిన రెండు బార్లను మిగిలిన బార్లో కలిపిన మాట వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు.ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అనుచరులు విజయ దుర్గ బార్ యజమాని సంతకం ఫోర్జరీ చేయడం జరిగిందని వారు ఆరోపించారు.ఎమ్మెల్యే కిలారి వెంకట్ రోశయ్య అధికారులకు ఫోన్ చేసి తన అనుచరులకు అనుకూలంగా సంతకాలు చేయించిన మాట వాస్తవం కాదా? అని వారు ప్రశ్నించారు.విజయ దుర్గ బార్ లో గత 20 సంవత్సరాలుగా మేనేజర్ గా పని చేస్తున్న కర్పూరపు హేమంబరావు కు అన్ని విషయాలు తెలుసు అని అవి బయట పడితే రోశయ్య అనుచరులు జైలు పాలు అవుతారని హేమంబరావును యాక్సిడెంట్ పేరుతో అడ్డు తొలగించుకోవడం జరిగిందని వారు ఆరోపించారు.ఇటీవల కర్పూరపు హేమంబరావు అలియాస్ బుజ్జి అనే మద్యం వ్యాపారంలో ఉన్న వ్యక్తి అనుమానాస్పద రీతిలో పొన్నూరు పట్టణ శివారు వీవర్స్ కాలనీ సమీపంలో నవంబర్ 30న ప్రమాదానికి గురై డిసెంబరు 1వ తేదీన చికిత్స పొందుతూ గుంటూరు ప్రైవేట్ హాస్పిటల్ లో మృతి చెందినాడని మృతి పలు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఒక బార్ తరలింపులో ఫోర్జరీ సంతకాలతో దరఖాస్తు చేసింది నిజం కాదా?... ఆ బార్ యజమాని తన సంతకాలు ఫోర్జరీ చేశారని పోలీసులకు, వివిధ విచారణ సంస్థలకు, పురపాలక సంఘానికి ఫిర్యాదులను రిజిస్టర్ పోస్ట్లో పంపించింది వాస్తవం కాదా? అధికారులు ఆ ఫిర్యాదులను తీసుకోవడానికి ఎందుకు నిరాకరించారు... ఇందులో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, వైసీపీ నాయకులకు వాటాలు కమీషన్లు ఉన్నాయనే కదా? .అనుమానాస్పద రీతిలో మృతి చెందిన వ్యక్తి గత 20 ఏళ్లకు వివాదమున్న బార్లో మేనేజర్ గా పని చేస్తున్నది వాస్తవం కాదా?... ఈ అక్రమ మద్య వాటాలు, కమిషన్లు, ఫోర్జరీ సంతకాల లోటుపాట్లు అన్ని మృత్యునికి తెలుసు అనే కారణంతోనే ప్రమాదం సృష్టించారని ఆరోపణలు వినవస్తున్నాయి.ప్రతి చిన్న దానికి అతిగా స్పందించే పొన్నూరు పోలీసు లు హేమంబరావు మృతిపై ఎందుకు కేసు నమోదు చేయలేదు?... పోస్టు మార్టం ఎందుకు చేయలేదని వారు నిలదీశారు కేవలం ఈ వ్యాపారంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, వైసీపీ ముఖ్య నాయకులు మద్యం మాఫియా సిండికేట్ ప్రమేయం ఉండటం వలనే కేసు నమోదు చేయలేదని పట్టణ ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు.. మృతుడు గౌడ సామాజిక వర్గానికి చెందిన బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి కావడం వలనే ఈ కేసును తొక్కి పెట్టేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తుందని వారు ఆరోపించారు. ఈ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుంటూరు జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మీనారాయణ, చేబ్రోలు మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, మాజీ ఎంపిటిసి గోవింద్, సుబ్రహ్మణ్యం, అద్దంకి రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న 3వ అదనపు గుంటూరు జిల్లా కోర్టు న్యాయమూర్తి



పెదకాకాని మేజర్ న్యూస్ : శనివారము సాయంత్రం 3వ అదనపు గుంటూరు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీమతి జి. అర్చన దంపతులు దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివ శంకరరావు, పాలకమండలి సభ్యులు 3వ అదనపు గుంటూరు జిల్లా కోర్టు న్యాయమూర్తి దంపతులకు ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలలో గౌరవ న్యాయమూర్తి దంపతులకు పాల్గొన్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశ్వీరవచనము అనంతరము న్యాయమూర్తి దంపతులకు శ్రీస్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి ప్రసాదములను ఆలయ సహాయకమీషనరు, పాలకమండలి ఛైర్మన్ అందజేసినారు.

# మళ్ళీ జగనే ఈ ఊహే ప్రజల్ని భయపెడుతోంది



మేజర్ న్యూస్ : జగన్ ముఖ్యమంత్రి అవ్వటం రాష్ట్ర ప్రజలు ఏనాడో చేసుకున్న పాపం, జగన్ ఇంకెప్పటికీ వద్దు అంటూ ప్రతీ ఒక్కరూ కోరుకుంటున్నారు, జగన్ పీడ ఎప్పుడు విరగడవుతుందా అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు, మరోసారి జగన్ వస్తే చిప్పే గతి అంటూ ఖాళీ బొచ్చెలతో వినూత్నంగా ర్యాలీ నిర్వహించిన జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్, టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ నసీర్ అహ్మద్, వైసీపీ అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి రాష్ట్ర ప్రజలు నరకయాతన పడుతున్నారని, మళ్ళీ జగనే అన్న ఊహే ప్రజల్ని భయపెడుతోందని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్, టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ నసీర్ అహ్మద్ అన్నారు. మరోసారి జగన్ వస్తే ప్రజలకి చిప్పే గతి అంటూ ఖాళీ బొచ్చెలతో కన్యకాపారమేశ్వరి ఆలయం నుంచి హిమని సెంటర్లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు జనసేన, టీడీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. 'జగన్ వస్తే – చిప్పే గతి', 'హలో ఏపీ – బై బై వైసీపీ', 'వద్దు వద్దు – ఇంకెప్పటికీ నువ్వొద్దు' అంటూ పెద్దఎత్తున పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్, నసీర్ అహ్మద్ లు మాట్లాడుతూ పొరపాటున జగన్ మళ్ళీ వస్తే ఊహించని దారుణాలు జరుగుతాయన్నారు. ఇప్పటికే అన్ని వ్యవస్థలను తమ అసమర్ధతో, అవినీతితో, కునారిల్లింప చేసారని దుయ్యబట్టారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, ఉద్యోగులకు జీతాల్లేవు, యువతకు ఉపాధి లేదు, అడబిడ్డలకు రక్షణ లేదు, సామాన్యుడు బ్రతికే పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల దాష్టీకాలతో విదేశీ పెట్టుబడులు రావటం లేదని, స్వదేశీ వ్యాపారస్థులు ముందుకు రావడం లేదన్నారు. రాష్ట్రాన్ని అక్రమ మద్యానికి, మాదకద్రవ్యాల సరఫరాకు నిలయంగా మార్చేసారని మండిపడ్డారు. వైసీపీ నేతలు అసమర్ధతను ప్రశ్నిస్తే భౌతిక దాడులకు సైతం పాల్పడుతున్నారన్నారు. దేశ చరిత్రలోనే జగన్ రెడ్డి లాంటి అసమర్ధ, అవినీతి ముఖ్యమంత్రి మరొకరు లేరని దుయ్యబట్టారు. అసలు రాష్ట్ర ప్రజలు జగన్ కు ఎందుకు ఓటయ్యాలో వైసీపీ నేతలు గుండెలపై చెయ్ వేసుకొని చెప్పాలన్నారు. జగన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ఇక అవసరం లేదన్నారు. జగన్ రెడ్డిని ప్రజలు తిరస్కరించటానికి లక్ష కారణాలున్నాయన్నారు. జగన్ రెడ్డిని ప్రజలు ఇంకెప్పుడూ ఆదరించారన్నా రు. గత ఎన్నికల్లో వైసీపీకి ఓటేసి చారిత్రక తప్పి దం చేశామన్న భావన రాష్ట్ర ప్రజల్లో బలంగా ఉం దన్నారు. తాము చేసిన తప్పుని సరిదిద్దుకొని టీడీపీ జనసేన కూటమికి అధికారాన్ని కట్టపెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తొలుత కన్యకాపారమేశ్వరి ఆలయం వద్దనున్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఈ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వృద్ధురాలు మృతి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటనపై నల్లపాడు పోలీసులు విచారణ చేపట్టారు. ఈనెల 8 వ తేదీన తేదీన గుంటూరు శివారు గోరంట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిఎదురు రోడ్డు పై ఊరు పేరు తెలియని సుమారు 55 సంవత్సరాలు వయసుగల ఆడమనిషి చనిపోయింది. ఆమె వంటి పైన ఆకు పచ్చ రంగు చీర ధరించి ఉంది. గోరంట్ల వీఆర్వో ఫిర్యాదు మేరకు సీఐ రాంబాబు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జెత్యానాయక్ తెలిపారు.